క్లుప్తంగా

పక్కాగా పంట నమోదు

పెద్దతిప్పసముద్రం: మండలంలో రైతులు సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ నమోదు చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు పొలంబాట పట్టారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో వేరుశనగ పంట సాగు గణనీయం గా తగ్గిపోయింది. మండలంలో ఎనిమిది వేల ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేయగా ఇందులో 4,850 ఎకరాల్లో ఈ క్రాప్ పంట నమోదు పూర్తయిందని ఏవో ప్రేమలత శనివారం పేర్కొన్నారు. పంట నమోదు విధా నాన్ని ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, డిస్కం ఏఈ ఉత్తన్న పర్యవేక్షించారు పీటీఎం, మడుమూరు గ్రామ వ్యవసాయ సహాయకులు మురళీ, ఆనంద పాల్గొన్నారు.

వరిలో సమగ్ర సస్యరక్షణ

వాల్మీకిపురం: మండలంలోని అయ్యవారిప ల్లిలో శనివారం జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వరిని ఆశించిన చీడపీ డల యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేడి వాతావర ణం, పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం వల్ల వరిలో ఆకు నల్లి ఉధృతి ఎక్కువగా ఉంద న్నారు. దీని నివారణ కోసం లీటర్ నీటికి రెం డు మిల్లీ లీటర్ల ప్రొఫోనోపాస్ అనే మందును లేదా స్పైరో మెసిఫెన్ లీటర్ నీటికి ఒక మిల్లీ లీటర్ చొప్పున కలిపి పిచికారి చేసుకోవాల న్నారు. దీంతో పాటు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో హేమలత, వ్యవసా యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

– డీసీఎంఓ డాక్టర్ లోకవర్ధన్

వాల్మీకిపురం: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి హాజరైన రోగుల వివరాలను సంబంధిత డీఈ ఓలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీసీఎంఓ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. శనివారం మండలంలోని తాటిగుం టపల్లిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రా మ్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం రిజిస్ట ర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చింత పర్తి పీహెచ్‌సి వైద్యాధికారిణి మానస, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫి, సిబ్బంది ముజీబ్, వలి సాహెబ్, పుష్పలత, రెడ్డెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మయోజనను సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు : ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథ కాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకో వాలని గిరిజన సంక్షేమాధికారి అబ్బులోము అన్నారు. శనివారం స్థానిక బండ్లవంక, కోటపల్లె, యర్రమరెడ్డిగుట్ట ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కులవృత్తుల వారికి సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తు న్నట్లు తెలిపారు. రుణాల కోసం ఈ నెల 4 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకో వచ్చునని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో 15 రోజుల ఉచిత శిక్షణ తోపాటు రోజుకు రూ. 500 భృతి ఇవ్వను న్నట్లు తెలిపారు. నాయకులు కిల్లా విజయ్‌కు మార్, మహేష్, రామాంజులు, సహదేవ, జయ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

మదనపల్లె : పట్టణంలోని 2వవార్డు బీకే.పల్లె వైఎస్సార్ నగర్‌లో హిందూ శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని శనివారం స్థానికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైఎస్సార్ నగర్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో సుమారు 3,000 ఇళ్లకు పైగా పట్టాలు మంజూరుచేయడంతో ఇళ్లు నిర్మిం చుకుని స్థిర నివాసం ఉంటున్నామన్నారు. వేల సంఖ్యలో ప్రజలు నివాసం ఉంటున్నప్పటికీ చనిపోయిన వారికి అంతిమసంస్కారాలు నిర్వహించేందుకు శ్మశానవాటిక లేకపోవడం తో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతం లో తమకు చూపించిన శ్మశానవాటిక స్థలాన్నే వాడుకునేందుకు అనుమతించాలని కోరారు. స్థానికులు విశ్వనాథ, లక్ష్మీనారాయణ, ముదివే డునాగరాజ, శివ, శంకర్, కేశవ పాల్గొన్నారు.

సన్మానం

రామసముద్రం: అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియామకమైన కొం డూరు కృష్ణారెడ్డిని శనివారం మండల వైఎస్సా ర్‌సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఎంపీపీ కుసుమకుమారి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ రమణారెడ్డి ఉన్నారు.

తిరుపతికి వెళ్లి పింఛన్ పంపిణీ



తిరుపతికి వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న గ్రామ వలంటీర్ కవిత.

పీలేరు : అనారోగ్యంతో తిరుపతిలో చికిత్స పొందుతున్న పింఛన్ లబ్ధిదారుకు ఓ గ్రామ వలంటీర్ అక్కడికెళ్లి పింఛన్ పంపిణీ చేసి శభాష్ అనిపించుకుంది. మండలంలోని గూడరేవుపల్లెకు చెందిన యల్లమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో తిరుపతి రుయాలో చికిత్సపొందుతోంది. ఈ నెల పింఛన్ ఇవ్వడానికి గ్రామ వలంటీరు కవిత తన సొంత ఖర్చులతో తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేసింది. వలంటీరుకు పలువురు అభినంద నలు తెలిపారు.

జోహార్.. వైఎస్సార్

మహానేత వైఎస్సార్ చేసిన సేవలు ఎనలేనివని.. ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని నేతలు కొనియాడారు. దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



వాల్మీకిపురం: రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కలికిరి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బి.కొత్తకోటలో పేదలకు అన్నదానం



తరిగొండ ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు



కురబలకోట: వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో నాయకులు

వాల్మీకిపురం: మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా నిల వాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని టి.సాకిరేవుపల్లిలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే పట్టణం లోని స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ గంగులమ్మ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చింతల శివానంద రెడ్డి, మండలం లోని గండబోయనపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి ఎంపిపి అరుణమ్మ పూలమాలలు వేసి, నివాళులర్పిం చారు. అనంతరం ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తండ్రి బాటలోనే మరో రెండు అడుగులు ముందుకు వేసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సర్పంచ్ గుర్రప్ప, నాయకులు కిరణ్ కుమార్, శ్రీధర్‌రాయల్, కేశవ రెడ్డి, మహబూబ్‌బాషా, నీళ్ళభాస్కర్, రవి, ఆనంద, చలపతి, శ్రీకాంత్‌రెడ్డి, శీనా, ఫారుఖ్, చెంగల్ రెడ్డి, జాఫర్, రెడ్డెప్ప రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి పాటుపడ్డ వైఎస్సార్

మదనపల్లె : పరిపాలనలో పారదర్శకత చూపి పేదల అభ్యున్నతికి పాటుపడిన గొప్పవ్యక్తి డాక్టర్.వైఎస్.రాజ శేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం మండలం లోని తట్టివారిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ బతికినంత కాలం ప్రజాసంక్షేమం కోసం పరితపించిన గొప్పవ్యక్తి వైఎస్సార్ అని కొని యాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎ స్సార్ ఆశయాల సాధనకు విశేషకృషి జరుగుతోంద న్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చై ర్మన్ జింకాచలపతి, నూర్‌ఆజం, మార్కెట్‌కమిటీ డైరె క్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, వేమారెడ్డి, గుండ్లూరురఫీ, షరీఫ్, ఇస్మాయిల్, పోతబోలునాగరాజ, బావాజాన్, శీలంర మేష్, దండురామాంజులు, బెల్లేప్రసాద్, మెట్రోబాబ్ జాన్, కౌన్సిలర్లు మేస్త్రీశ్రీనివాసులు, బి.ఎ.ఖాజా, పాల్ చంద్రశేఖర్, ఎస్వీ.రమణ, రాజేష్, రేణుక, సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

– కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బెంగళూరు బస్టాండ్‌లోని ఇందిరమ్మకూడలి వద్ద దివంగతనేత, వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్, వై.సురేంద్రరెడ్డి, మీనాకుమారి పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు వైఎస్సార్

నిమ్మనపల్లె : పేదప్రజల గుండెచప్పుడు మహానేత డాక్టర్.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ నరసిం హులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మం డల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి అన్నారు. శని వారం నిమ్మనపల్లెలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మండల సచివా లయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్ర కాష్‌రెడ్డి, ఎంపీటీసీలు రెడ్డివెంకటేష్, వెంకటరమణ, నాయకులు నరేంద్రరెడ్డి, శశిధర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, బొట్టురమణ పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు

పెద్దతిప్పసముద్రం: పెద్దతిప్పసముద్రంలోని బస్టాం డ్‌లో, మద్దయ్యగారిపల్లిలో పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మహమూద్, శివన్న, సు బ్బరాం, డ్రిప్ రమణ, ఖాదర్‌వలి, చంద్ర పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రూపశిల్పి వైఎస్సార్

కేవీపల్లె : సంక్షేమ పథకాల రూప శిల్పి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్ రెడ్డి అన్నారు. గర్నిమిట్టలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రమణ, నాగ, హరి బాబు, వేణుగోపాల్, గౌస్, రమేష్ పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

ములకలచెరువు: మండలంలో వైఎస్సార్ వర్ధంతి కార్య క్రమాలను ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం మూడు రోడ్ల కూడలిలో, బురకాయలకోట, సెంట్రల్‌స్కూల్, సోంపల్లి, కోనేటివారిపల్లె, పెద్దపాళ్యం, వేపూరికోట, కదిరినాధునికోట, దేవులచెరువు, వేపూరికోట, కాలువ పల్లి, చౌడసముద్రం, గూడుపల్లె పంచాయతీల్లో సర్పం చులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్ర పటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ సాయిలీలా, సర్పంచులు రహ మత్‌బీ, జయచంద్ర, క్రిష్టప్ప, సి.వెంకటరమణారెడ్డి, మహబూబ్‌బాషా, రాంబాబు, ఎంపీటీసీలు సుధాకర్, క్రిష్టప్ప, నాయకులు వై.రవిశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, చక్రపాణి పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు వైఎస్సార్

పీలేరు : పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెచప్పుడుగా నిలచిపోయారని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో వైఎస్సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, సర్పంచ్‌లు డాక్టర్ హబీబ్‌బాషా, దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు హుమయూన్, మహితాఆనంద్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు వైఎస్సార్

కలకడ : మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆదర్శప్రా యుడని ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షులు వెం కట్రమణరెడ్డి(బాబురెడ్డి) కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కలకడ మూడు రోడ్ల కూడలి బస్టాండ్ ఆవరణంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి, పూజలు చేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. మండల రైతుభరోసా కేంద్రం అధ్యక్షులు హరినాథ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితురాలు సరళ, ఎంపీటీసీ పురు షోత్తంనాయుడు, క్రిష్ణారెడ్డి, డైరెక్టర్ సుల్తానీబాష, నాయకులు షావత్‌అల్లీఖాన్, ఖరీముల్లా, జిలానీ, నర సింహారెడ్డి, ఆర్‌వి, సచివాలయ కన్వీనర్ మోహన్‌రా జ,నాగరాజ, చిన్నరెడ్డెప్ప పాల్గొన్నారు.

బి.కొత్తకోట: మండలంలోని ఉలవలవారిపల్లెలో వైఎ స్సార్ విగ్రహానికి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచం ద్ర, సర్పంచులు భీమగాని నాగిరెడ్డి, రామ్మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక దిగువబస్టాండ్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాలిక్, అమీర్‌సాబ్, శశి ఆధ్వర్యం లో పేదలకు అన్నదానం చేశారు. కనికలతోపులో వైఎ స్సార్ విగ్రహానికి వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచు రుక్మిణీ, సచివాలయాల మండల కన్వీనర్ రెడ్డిహరి పూలమాలవేసి నివాళులర్పించారు.

పెద్దమండ్యం: పెద్దమండ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్టాండు కూడలి వద్ద దివంగతనేత వైఎస్సార్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలాభిషేకం చేశారు. మండల అభి వృద్ధి కమిటీ అధ్యక్షుడు గుర్రం రమేష్ బస్టాండు కూడలిలో ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మం డల కన్వీనర్ చాను, సర్పంచ్‌లు మొలక బయ్యారెడ్డి, జింకా విశ్వనాథ, ఎస్ బాబా, విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ ఎం.జయరాం, ఆర్‌బికే చైర్మన్ చాను పాల్గొన్నారు.

మరుపురాని మహనీయుడు వైఎస్సార్

కురబలకోట: అంగళ్లు చిన్నతట్టివారిపల్లె, దాదంవారి పల్లె తదితర గ్రామాల్లో శనివారం వైఎస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ జ్యోతి, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, ఫజరు ల్లా, గిరినాధరెడ్డి, కోళ్ల వాసు దేవరెడ్డి, ఆర్సి ఈశ్వర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, రాజశేఖర్, మధు, వెంకటనరసు, ఆనందకుమార్ పాల్గొన్నారు.

గుర్రంకొండ: తరిగొండలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, పంపిణీ చేశారు. గుర్రంకొం డలోని సచివాలయం, మండల పరిషత్ కార్యాల యాల్లో వైఎస్సార్ చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ సద్రీన్ ముక్తియార్, సిం గిల్‌విండో చైర్మెన్ నక్కాచంద్రశేఖర్, సింగిల్‌విండో డైరె క్టర్ తరిగొండ ప్రకాష్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

కలికిరి: పట్టణ పరిధిలోని వెలుగు కార్యాలయం వద్ద నున్న వైఎస్సార్ విగ్రహానికి పూజలు నిర్వహించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి నివాళులు అర్పిం చారు. వైఎస్సార్ ఎంపీటీసీ సభ్యుడు భోగేష్ భవన నిర్మాణ కార్మికులకు ఉచిత బీమాను తన సొంత నిధు లతో ఏర్పాటు చేశాడు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ శ్రీకర్ రెడ్డి, సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వాని తులు రత్నశేఖర్ రెడ్డి, శివాజీ, ఎంపీటీసీ సభ్యుడు అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: శనివారం మండలంలోని వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామూర్తి ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కన్నెమడుగు, కోసువారిపల్లె, కోటకొండ, కుక్కరాజుపల్లె గ్రామా లలో వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. స్వీట్లు, పం డ్లు పంచిపెట్టారు. ఆర్‌బీకే చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి ,కళ్యాన్, భద్ర, వైవి రమణారెడ్డి, మల్‌రెడ్డి, వెం కటశివారెడ్డి,చౌడేశ్వర్, రామశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామసముద్రం:రామసముద్రంలో నేతలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. చెం బకూరులో అన్నదానం చేశారు. ఎంపీపీ కుసుమకు మారి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె : సంక్షేమ పథకాల సృష్టికర్తగా మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వై ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల మనస్సుల్లో మరపురాని నాయకుడిగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...రాజశేఖర్‌రెడ్డి పాలన స్వర్ణయుగమన్నారు.రాజన్న తనయుడిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తూ.. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళుతున్నారన్నారు. కోళ్లబైలు సర్పంచ్ ఆనంద రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దేశాయ్‌జయదేవ్ రెడ్డి, ఎస్.మస్తాన్‌ఖాన్, సాయిశేఖర్‌రెడ్డి, మస్తాన్ రెడ్డి, కోటూరిఈశ్వర్, నూర్, మల్లిక, రమా, సురేం ద్ర, నల్లచెరువుబాషా, సత్య, బుల్లెట్‌షఫీ, నాగరా జరెడ్డి, రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.



పెద్దమండ్యం: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తంబళ్లపల్లె వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో నాయకులు



కలకడలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీదేవి తదితరులు



పీలేరులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పి స్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు.



మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, తదితరులు

అర్హులకు వైఎస్సార్ పెన్షన్ కానుక

– ఎమ్మెల్యే నవాజ్‌బాషా



లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె : వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో, సీఎం జగ న్మోహన్‌రెడ్డి పాలనలో కుల,మత,పార్టీలకు అతీతం గా అర్హులైన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ పెన్షన్ కానుక అందించడం జరుగుతోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మండలంలోని తట్టివారిపల్లె పంచాయతీ సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు నూతనంగా మం జూరైన పెన్షన్‌లను ఎమ్మెల్యే నవాజ్‌బాషా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టీ డీపీ ప్రభుత్వంలో పెన్షన్ రావాలంటే నియోజకవర్గ రాజకీయనాయకులు, జన్మభూమి కమిటీ సభ్యుల కాళ్ల చుట్టూ తిరుగుతూ... వారికి లంచం ఇచ్చి, వేడు కుంటే తప్ప పింఛన్ వచ్చేది కాదన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉంటే.. వలంటీర్ ఇంటివద్దకు వచ్చి అందజేస్తారన్నారు. అర్హతే కొలమానంగా ప్రతి ఒక్కరికీ పింఛన్ ఇచ్చేందుకు సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారన్నారు. మదనపల్లె నియోజ కవర్గంలో కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత ఆధారంగా పెన్షన్‌లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్‌లు జింకాచలపతి, నూర్ ఆజమ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, సిద్ధలవేమా రెడ్డి, ఇస్మాయిల్, పోతబోలునాగరాజ, గుండ్లూరురఫీ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు శ్రావణ శోభ

మదనపల్లె సిటీ: శ్రావణ శనివారం సందర్భంగా ఆలయాలు కొత్త శోభ సంతరించుకున్నాయి. మద నపల్లె మండలం బసినికొండపైనున్న శ్రీదేవి, భూదేవి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు ఉదయం నుంచి కాలిన డక కొండ ఎక్కి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కొండ భక్తులతో కిటకిటలాడింది. స్థానిక బీటీ కాలేజీ మైదానం వద్దనున్న వరాల ఆం జనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి 1008 వడలతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు స్వామిని దర్శించుకున్నారు. స్థానిక దేవళంవీధిలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

భక్తులతో పోటెత్తిన గెవి తిమ్మరాయమోరు

రామసముద్రం: రామసముద్రం మండలం దిన్ని పల్లె సమీపంలోని గెవితిమ్మరాయమోరులో శ్రావ ణ శనివారం భక్తులతో పోటెత్తింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లిం చుకున్నారు. భక్తులకు అర్చకులు కులశేఖర్‌బట్టర్ తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఆలయం వద్ద వెలసిన శ్రీవీరమంగమ్మ ఆలయం వద్ద పద్మశ్రీ డాక్టర్ శోభరాజు, సీఐ శ్రీధర్‌రాజు, వి.శంకర్‌రాజు కుమారుల ఆధ్వర్యంలోఅన్నదానం నిర్వహించారు. వి.వేణుగోపాలరాజు, విశ్వనాథ్‌రాజు పాల్గొన్నారు.



1008 వడల అలంకారంతో ఆంజనేయస్వామి

తంబళ్లపల్లె: మండలంలోని గోపిదిన్నె కొత్తపల్లె బస్టాండులో గల శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ స్తుల సహకారంతో అన్నసంతర్పణ చేశారు.

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో శనివారం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన సౌకర్యం కల్పించారు.

కన్వర్షన్ భూముల పరిశీలన

పీలేరు : మండలంలోని బోడుమల్లువారిపల్లెలో కన్వర్షన్ భూములను రాయచోటి ఆర్డీవో రంగ స్వామి పరిశీలించారు. శనివారం క్షేత్రస్థాయిలో భూమును పరిశీలించారు. అలాగే పంచాయతీ పరి ధిలో 225 జీఓ కింద క్రమబద్ధీకరణ ఇళ్లను పరిశీలిం చారు. కడప రోడ్డు మార్గంలోని బాణాసంచా గోడౌ న్‌ను తనిఖీ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యా లయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీ క్షా సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ ధనంజ యలు, డీటీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించిన జగనన్న

పెద్దతిప్పసముద్రం: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరా జ్యాన్ని స్థాపించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు అన్నారు. మండలం లోని మడుమూరు పంచాయతీలో శనివారం మండల స్థాయి అధికారులతో కలసి పల్లెబాట చేపట్టారు. వైఎస్సార్‌సీపీ పాలనలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరవుతున్నాయని మళ్లీ ఇలాంటి సువర్ణ పాలన వచ్చేందుకు ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ మహమూద్, కన్వీనర్ సుబ్బరాం, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, సర్పంచ్‌లు నాగరత్నమ్మ, సుబ్బిరెడ్డి, ఎంపీటీసీ సింగన పద్మావ తి, వాటర్‌షెడ్ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి,మాజీ సర్పంచ్ రియాసత్ అలీఖాన్, పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే లక్ష్యం

తంబళ్లపల్లె: గ్రామీణప్రాంతాల నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారని రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాథ్, ఎంపీపీ అనసూయమ్మలు తెలిపారు. శని వారం కోటకొండ ఎగువసుగాలితాండా పంచాయతీ లలో సర్పంచులు అరుణమ్మ, తులసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కవితల ఆధ్వర్యంలో పల్లెబాట నిర్వహిం చారు. ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీయం గంగాధర్, ఏపీవో అంజనప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, భార్గవరెడ్డి పాల్గొన్నారు.

పల్లెలను పలకరిస్తూ..

కురబలకోట: శనివారం మండలంలో అంగళ్లు గ్రామం లోని మొలకవారిపల్లె, దళితవాడ, కమతంపల్లె గ్రామాల్లో నేతలు తిరిగారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. బైసాని జ్యోతి, చం ద్రశేఖర్‌రెడ్డి, బి. దస్తగిరి, సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, ఎన్వీఆర్, భూదేవి, మొలక త్రివేణి గోపాల్ రెడ్డి, ముత్ర దాము, అర్జున్ రెడ్డి, కొండారెడ్డి, మొలక పద్మనాభరెడ్డి, అమర, పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసులునాయక్

పీలేరురూరల్ : కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి ఎం .శ్రీనివాసులునాయక్ అన్నారు. శనివారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులకు పోలీస్ అధికారులు, కక్షిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జడ్జి మాట్లాడుతూ ఈ నెల 9న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో 250 కేసులు పరి ష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని జడ్జి తెలిపారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, న్యాయవాదులు, పోలీసులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం

ఎమ్మెల్యే చింతల



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని టి.సాకి రేవుపల్లి, వడ్డిపల్లి, మాధవరంపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ వైఎస్సా ర్ సీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 98శాతం హామీలను నెరవేర్చిందన్నారు. గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సం క్షేమ పథకాలు అందించడంలో వలంటీర్లు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వలంటీర్ల ద్వారా అధికారుల దృష్టికి తీసుకొస్తే, సమస్యను పరిశీలించి పరిష్కరి స్తారని తెలిపారు. ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, తహశీ ల్దార్ ఫిరోజ్ ఖాన్, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నాయ కులు వెంకట్రమణ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, శంకర్ రెడ్డి, ఈశ్వరయ్య, నీళ్లభాస్కర్, వివిధ శాఖల అధికా రులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదిత రులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో సురక్షిత కాన్పులు



మాట్లాడుతున్న డీపీఎంవో లోకవర్ధన్

గుర్రంకొండ: ప్రభుత్వాస్పత్రుల్లో గర్భిణులకు సురక్షిత కాన్పులు నిర్వహిస్తారని డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఆరోగ్యసిబ్బంది. ఆశావర్కర్లు,అంగన్‌వాడీకా ర్యకర్తలు, వెలుగు సిబ్బందితో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. సురక్షిత కాన్పు ప్రతి గర్భిణీ హక్కు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చింద న్నారు. ప్రతి పీహెచ్‌సీ 24 గంటలు పనిచేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. ప్రతినెలా 9 తేదిన గర్భవతులకు పీహెచ్‌సీల్లో అన్ని రకాల వైద్య పరిక్షలతో పాటు టీకాలు, కౌన్సిలింగ్‌సేవలు, కాన్పు ప్రణాళికలు రూపొందించడం, కాన్పు తరువాత ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. ప్రతి పీహెచ్ సీలో ప్రతినెలా ఐదు కాన్పులు తప్పకుండా చేయాల న్నారు. సీడీపీవో భారతి, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మ ద్‌రఫీక్, వైద్యాధికారులు పాల్గొన్నారు.